

# (బాల) సాహిత్యంలో

# శ్రీ డి.కె. చదువులబాబు

"పుస్తకాలు లేని ఇల్లు కిటికీలు లేని గదివంటిది. పుస్తకాలు కొనగల శక్తిగలవారు, వారి పిల్లలకు పనికొచ్చే పుస్తకాలను కొనిస్తే వారిని సక్రమంగా పోషించినట్లే" -మాన్

## వసుంధర మాటల్లో

శ్రీ చదువులబాబు కథలతో మాకు సంపాదకులుగానూ, పాఠకులుగానూ చాలాకాలంగా పరిచయముంది. సులభశైలిలో క్లిష్టమైన విషయాలను బాలల మనసులకు హత్తుకుని పోయేలాగా, పెద్దల మనసును స్పందింపజేసేలాగా, విశ్లేషకులను ఆలోచింపజేసేలాగా, ఉపన్యాసకులకు ఉదాహరణలకు పనికొచ్చేలాగా కథారూపంలో వ్రాయడంలో వారు ఆరితేరారు. తెలుగులో బాలసాహిత్యానికి వన్నె తెచ్చిన అతికొద్దిమందిలో వారూ ఉంటారు. వారి "బాలల కథలు" సంకలనాన్ని విశిష్ట విశేష రచనగా అభివర్ణించారు ప్రముఖ సాహితీ విశ్లేషకులు డా. ద్వా.నా. శాస్త్రి. ఆ కథల్లో 'నాకు నచ్చినవి' అని ఓ పట్టిక తయారు చేద్దామనుకున్నాను. కానీ ఏ కథను నచ్చలేదని పక్కన ఉంచాలో తేల్చుకోలేకపోయాను- అన్నారు డా. రావూరి భరద్వాజ. ప్రముఖ కవి డా. మాడుగుల నాగఫణిశర్మ "చదువుల తల్లికి సెనరౌ హృదయంబులు పెలుగుచున్న యీ పసికూనల్ పదిలముగ సెదుగ- వ్రాసిన

చదువులబాబుకు శుభంబు సంపద కలుగున్" అని దీవించారు. ఇక తన గురించి వారు చెప్పేది తెలుసుకుందాం.

## తన గురించి శ్రీ చదువులబాబు అందించిన వివరాలు:

**వృత్తి** విద్యాబోధన, **ప్రవృత్తి** రచనావ్యాసంగం.

**జన్మస్థలం:** పెద్దముడియం మండలంలో పెద్దపసుపుల గ్రామం.

**జన్మదినం:** జూన్ 1, 1967.

**జన్మదాతలు:** శ్రీమతి దస్తగిరమ్మ, శ్రీ ఖాసిం సాహెబ్.

**చిరునామా:** డి.కె. చదువులబాబు, 3/528 వై.ఎం.ఎ. కాలనీ

ప్రొద్దుటూరు 516361, కడప (జిల్లా) ఆంధ్రప్రదేశ్

సెల్: 9440703716

## రచనావ్యాసంగం

**బాలసాహిత్యం:** చందమామ, బొమ్మరిల్లు, బాలమిత్ర, బాలజ్యోతి, బాలభారతి, బాలతేజం, బుజ్జాయి, ఆటవిడుపు, చిన్నారి మొదలగు బాలల పత్రికల్లో 250కి పైగా పిల్లల కథలు. మూడు పిల్లల నవలలు. బొమ్మరిల్లులో బేతాళకథల్ని పోలిన కరాళకథలు. ఇప్పటికి 5 కథా సంపుటాలు.

**సాంఘికం:** ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి, ఆంధ్రభూమి, వార్త, స్వాతి, ప్రియదత్త, మయూరి, పల్లకి, ప్రవంతి మొదలగు వార, మాసపత్రికల్లోనూ- వివిధ ప్రతిష్ఠాత్మక కథా సంకలనాల్లోనూ- 50కి పైగా సాంఘికకథలు. వివిధ పత్రికల్లో కవితలు, వ్యాసాలు. "కడప జిల్లా సాహితీమూర్తులు" పుస్తకానికి రూపకల్పన. 1992లో శ్రీ వెంకటేశ్వర నాటక కళామండలి

సెలకొల్పి రెండు నాటకాలు రచించి దర్శకత్వం వహించి ప్రదర్శన. ఇప్పటికి ఒక కథాసంపుటం.

**ప్రత్యేక గౌరవాలు:** "కనువిప్పు" కథ మహారాష్ట్ర ప్రభుత్వంచే విద్యార్థులకి పాఠ్యాంశంగా ఎన్నిక. పల్లకి వారపత్రిక సంక్రాంతి కథల పోటీల్లో (1994) "అమ్మ" కథకి ప్రథమ బహుమతి. స్టేట్ టీచర్స్ యూనియన్ కథల పోటీల్లో (2006) "నేను సైతం" కథకి ప్రథమస్థానం, శ్రీ పోచంరెడ్డి సుబ్బారెడ్డి (ఎం.ఎల్.సి) చే సన్మానం.

కాటన్ మర్చంట్స్ అసోసియేషన్ రజతోత్సవంలో (2005) "విశిష్టవ్యక్తి"గా సన్మానం. "తెలుగు కథకులు–కాంతికిరణాలు" రాష్ట్రస్థాయి సంకలనంలో పరిచయం. కథాసంపుటాలు డిజిటైజ్ చేసి వరల్డ్ డిజిటల్ లైబ్రరీలో ఉంచడానికి ఎన్నిక.